بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 19. 03. 2021 (Telugu)**

## ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రముఖ అనుచరులైన హ|జ్రత్ ఉస్మాన్ రజి గారి ప్రత్యేకతలు మరియు విశిష్టతలతో కూడిన విశ్వాస భరిత ఘట్టాల ప్రస్తావన.

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బిన్నస్రిహిల్ అజీజ్ 19. 03. 2021 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

**అష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజ్ బిల్లాహి మినషైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం- అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం -మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్- ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలా జ్జాల్లీన్.**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ప్రసంగించారు:

హ|జ్రత్ ఉస్మాన్ రజియల్లాహు తాలా ప్రస్థావన కొనసాగుతున్నది. వారు అమరత్వం, ఆ తదుపరి ఘటనలను గూర్చి హ|జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు ఈ విధముగా వ్రాసారు. ఆ దుష్టులు హ|జ్రత్ ఉస్మాన్ రజిను హత్యచేశారు. అయినా కూడ వారి భౌతికాయాన్ని సమాధి చేయుటలో కూడ అభ్యంతరంను వ్యక్తపరిచారు. మూడు రోజుల వరకు వారిని సమాధి కాకుండా అడ్డుకున్నారు. చివరికి అనుచరుల ఒక బృందం ధైర్యము చేసి రాత్రివేళ వారిని సమాధి చేసింది.

హ|జ్రత్ అబూమూసా అష్రీ రజి ఈ విధముగా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక తోటలోకి వెళ్ళారు, ఆ తోట ప్రధాన ప్రవేశం ముందు కాపాల ఉండమని ఆదేశించారు. ఇంతలోనే ఒక వ్యక్తి వచ్చి లోనికి ప్రవేశించడానికి అనుమతిని కోరాడు, అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని లోనికి అనుమతించుము, పైగా అతనికి స్వర్గపు సువార్తను తెలియజేయును అని ఆదేశించారు. ఆ వ్యక్తి హ|జ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు. ఆ తరువాత మరొక వ్యక్తి వచ్చాడు, లోనికి ప్రవేశించుటకు అనుమతిని కోరాడు, అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని కూడ లోనికి అనుమతించుము, అతనికి కూడ స్వర్గపు శుభవార్తను అందించుము అని ఆదేశించారు. ఆ వ్యక్తి హ|జ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు. ఆ తరువాత మరొక వ్యక్తి వచ్చాడు, అతడు కూడ లోనికి ప్రవేశించుటకు అనుమతిని కోరగా, అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగా కొంత సమయం మౌనంగా ఉండి, ఆ తరువాత లోనికి అనుమతించమని, ఆపై స్వర్గపు శుభవార్తను అందించమని, కాని అతడు ఒక పెద్ద సమస్యను ఎదుర్కొనును అని తెలిపారు. ఆ వ్యక్తిని చూడగా వారు హ|జ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహ్ అన్‌హు.

హ|జ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ పర్వతంపై నిలబడ్డారు, హుజూర్ (స)తో పాటు ఆ సమయంలో హ|జ్రత్ అబూబకర్‌రజి, హ|జ్రత్ ఉమర్ రజి, హ|జ్రత్ ఉస్మాన్ రజికూడ ఉన్నారు. అంతలోనే ఉహద్ పర్వతం కదలాడసాగింది. అప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు: ఓ ఉహద్! నిలబడుము. నా తెలిసినంత వరకు బహుశా హుజూర్ (స) తమ పాదాలతో ఆ పర్వతాన్ని త్రొక్కినట్లుఉన్నారు. ఆపై ఇలా అన్నారు. నీపై ఒక దైవ ప్రవక్త, ఒక సత్యవంతుడు, ఇరువురు అమరులు ఉన్నారు. హ|జ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక విపత్తును గూర్చి తెలియజేస్తూ ఈ విధముగా అన్నారు. ఈ వ్యక్తి ఆ విపత్తు సమయంలో పీడితుడిగా హత్యచేయబడును. హుజూర్ (స) హ|జ్రత్ ఉస్మాన్ రజివైపు సైగ చేస్తూ పై పదాలను పలికారు.

హ|జత్ ఉస్మాన్‌ను గూర్చి మాకు తెలియజేయండని హ|జత్ అలీరజిను కొందరు అడిగినప్పుడు వారు ఇలా తెల్పినారు: అల్లాహ్ తాలా దృష్టిలోకూడ వారు జున్నూరైన్‌గనే పిలువబడేవారు. హ|జత్ అలీ మరల ఇలా తెల్పినారు. హ|జత్ ఉస్మాన్ మా అందరిలో అందరి కంటే ఎక్కువ ఆప్యాయతలను చూపేవారు, హ|జత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హాకు హ|జత్ ఉస్మాన్ రజి మరణ వార్త తెలియగానే వారు ఇలా అన్నారు. ఆ దుష్టులు వారిని హత్య చేశారు, వాస్తవానికి వారు అందరికంటే ఎక్కువ ఆప్యాయతలను చూపేవారు, అందరి కంటే ఎక్కువ ధైవభీతిని కల్గియుండేవారు. అల్ ఇస్తియాబ్‌లో ఈ విధముగా వ్రాసియున్నది. ఆс హ|జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు. నేను నా వైభవోపేతుడైన అల్లాహ్‌తో ఈ విధముగా దుఆ చేశాను. నా అల్లుల్లలో ఎవరిని కూడ మరియు నేను అల్లుడిగా ఉన్న కుటుంబీకులలో ఎవరిని కూడ నరకంలో వేయకుము అని యాచించాను.

హ|జత్ ఉస్మాన్ రజి ముఖ కవలికలను గూర్చి అడిగి తెలుసుకోగా, ఎలాంటి భేధాభిప్రాయాలు లేకుండా వారిని గూర్చి ఇలా చెప్పారు. వారు పొట్టిగా కాకుండా చాలా పొడుగ్గా కాకుండా మధ్యస్థముగా ఉండేవారు. వారి ముఖము అందముగా, వారి చర్మము సున్నితముగా, గడ్డము ఒత్తుగా, పొడుగ్గా, గొదమ రంగు వర్ణము, బలిష్టముగా, వేడల్పాటి చాతి, తల వెంట్రుకలు ఒత్తుగా ఉండేవి. వారు గడ్డానికి రంగు వేసుకునేవారు. మూసా బిన్ తల్హా ఇలా ఉల్లేఖంచారు: హ|జత్ ఉస్మాన్ రజి ప్రజలందరి కంటే అందముగా ఉండేవారు. పైగా వారు అష్రా ముబష్షిరాలో ఒకరు.

ఆс హ|జత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హ|జత్ ఉస్మాన్ రజికు స్వర్గంలో ఉండే అనుబంధమును గూర్చి ఒక కథనము ఇలా గలదు: హ|జత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రతి ప్రవక్తకు ఒక సన్నిహితుడు ఉంటాడు. నా సన్నిహితుడు అనగా స్వర్గంలో నా సన్నిహితుడు ఉస్మాన్ అని తెలిపారు. హ|జత్ జాబిర్ ఇలా ఉల్లేఖించారు. ఒకసారి మేము హ|జత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు మేము మరియు ముహాజిర్ల ఒక బృందం ఒకరి ఇంట్లో ఉన్నాము. వారిలో అబూబకర్, ఉమర్, ఉస్మాన్ , అలీ, తల్హా, జుబైర్, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, సఅద్ బిన్ అబీ వకాస్‌లు కూడ ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రతి ఒక్కరు తమకు సమానమైన స్థాయి గలవారితో నిలబడండి అని ఆదేశించారు. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ|జత్ ఉస్మాన్ ప్రక్కన నిలబడిపోయారు. వారిని కౌగిలించుకున్నారు. ఆపై అంత వలియ్యి ఫిద్దునియా వ వలియ్యి ఫిల్ ఆఖిరతి అని అన్నారు. అనగా నీవు ఈ ప్రపంచంలో కూడ నా మిత్రుడవు, పరలోకంలో కూడ నాకు మిత్రుడవే.

ఆс హ|జత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలోనే మస్జిద్ నబ్వీని పునర్: నిర్మాణం చేశారు. అందులో కూడ హ|జత్ ఉస్మాన్ రజికు భాగసామ్యపు అవకాశం లభించినది. రబీవుల్ అవ్వల్ మొదటి హిజ్రిలో అనగా అక్టోబర్ 622వ సం॥చివరిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ శుభప్రదమైన స్వహస్తాలతో మస్జిద్‌నబ్వీకి శంఖుస్థాపన చేశారు. మస్జిద్‌నబ్వీ నిర్మాణం షవ్వాల్ మాసం, మొదటి హిజ్రిలో పూర్తి గావించబడియ్. అనగా ఏప్రిల్ 623సం॥లో పూర్తి అయినది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే మొదటిసారిగా మస్జిద్ నబ్వీ హిజ్రి 7వ సంవత్సరము ముహర్రము మాసంలో అనగా జూన్ 628వ సం॥లో జరిగింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ యుద్ధం నుండి విజయవంతముగా తిరిగి రావడంతోనే మస్జిద్‌ను పొడిగించు కార్యక్రమమును చేపట్టారు. మస్జిద్‌కు ఉత్తర దిశలో ఒక అన్సారి గృహము ఉండెను. కాని అతడు తన గృహమును మస్జిద్ కొరకు ఇచ్చుటకు వెనుకడుగు వేసెను. అలాంటి పరిస్థితులలో ముందుగా తెల్పినట్లు హ|జత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ తన జేబులో నుండి 10వేల దినారులు చెల్లించి ఆ గృహాన్ని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అంకితం చేశారు. ఫలితముగా హుజూర్ (ష) ఆ స్థలాన్ని మస్జిద్‌లో కలిపారు.

హ|జత్ ఉమర్ రజి కాలంలో అనగా హిజ్రి 17వ సంవత్సరములో రెండవ సారి మస్జిద్ నిర్మాణ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. హ|జత్ ఉస్మాన్ రజి హిజ్రి 24వ సంవత్సరములో ఖలీఫాగా ఎన్నుకోబడగా, మస్జిద్‌ను పొడిగించాలని అనుచరులు కోరుకున్నారు. వారు ప్రాంగణం చిన్నదిగా ఉన్నదని ఫిర్యాదు చేశారు,

ప్రత్యేకించి జుమా నమాజ్ మరియు సమావేశాల సమయంలో మస్జిద్ బయటే నమాజ్ సల్పవలసి వచ్చేది. కావున హ‌జ్రత్ ఉస్మాన్ రజి అనుచరులను సమావేశ పర్చి సలహా కోరగా అందరు పాత మస్జిద్‌ను కూలగొట్టి మరల నూతనముగా నూతన శైలిలో నిర్మించాలని తెల్పినారు. ఒకరోజు హ‌జ్రత్ ఉస్మాన్ రజి జొహర్ నమాజ్ తరువాత మెంబర్‌పై నిలబడి ప్రసంగించారు. ఇలా అన్నారు. ఈ మస్జిద్‌ను కూలగొట్టి మరల నూతనముగా నిర్మించాలని భావిస్తున్నాము. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన నోటి నుండి ఇలా విన్నాను. మస్జిద్‌ను ఎవరు నిర్మించినా అల్లాహ్ తాలా వారి కొరకు స్వర్గములో ఒక గృహాన్ని అనుగ్రహిస్తాడు. నా కంటే ముందు గడిచిన టు వంటి హ‌జ్రత్ ఉమర్ రజి చేసిన మస్జిద్ నిర్మాణ పనులు, పొడిగింపు నా కొరకు ఆదర్శం, ఉదాహరణగా నిలుచును. నేను అనుభవజ్ఞులైన అనుచరులతో సలహాలు తీసుకున్నాను. వారందరు కూడ మస్జిద్‌నబ్వీని కూలగొట్టి మరల నూతనముగా నిర్మించాలని అభిప్రాయాన్ని తెల్పినారు. హ‌జ్రత్ ఉస్మాన్ రజి మస్జిద్‌ను నూతనముగా నిర్మించాలనే అభిప్రాయాన్ని వ్యక్తపర్చగానే కొందరు అనుచరులు ఈ విషయంలో తమ భయాందోళనలను వ్యక్తపరిచారు. వారి దృష్టిలో కూలగొట్టడం సరికాదు. మొత్తానికి హ‌జ్రత్ ఉస్మాన్ రజి ప్రజలను ఈ కార్యక్రమముకై సిద్దం చేసినప్పుడు, హిజ్రి 29వ సం॥రబీఉల్ అవ్వల్ మాసంలో అనగా నవంబర్ 649వ సం॥లో, పనిని ప్రారంభించారు. నూతన నిర్మాణం కేవలం పది నెలలోనే పూర్తి అయినది. మొత్తానికి మొహర్రం హిజ్రి 30వ సంవత్సరం నాటికి మస్జిద్‌నబ్వీ పూర్తిగా సిద్ధమైనది. వారు స్వయముగా పనులను పర్యవేక్షించే వారు. పగలు ఉపవాసం ఉండేవారు, రాత్రివేళ ఒకవేళ నిద్ర వచ్చినచో మస్జిద్‌లోనే ఒక నిద్ర పోయేవారు. హ‌జ్రత్ ఉస్మాన్ రజి మస్జిద్‌నబ్వీని దక్షణ దిశలో ఖిబ్లావైపు కూడ పెంచారు. ఆ ఖిబ్లా గోడలను నేటికి ఉన్నటువంటి పునాదుల వరకు వారే తీసుకవచ్చారు. హ‌జ్రత్ ఉస్మాన్ రజి కాలంలో మస్జిద్‌కు ఆరు ముఖద్వారాలు ఉండేవి. మొదటి సారిగా మస్దిద్‌నబ్వీకి చెందిన రాతి గోడలపై చిత్రలేఖనం గీయించారు. సున్నం వేశారు, హ‌జ్రత్ ఖారిజా బిన్ జైద్ కథనము ప్రకారం, హ‌జ్రత్ ఉస్మాన్ రజి మస్జిద్‌నబ్వీకి తూర్పు మరియు పశ్చిమ దిశలోని గోడలకు కిటికీలు అమర్చినారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఖర్జూరపు దిమ్మలతో ఏర్పాటు చేసిన స్థూపాల స్థానంలోనే రాతి స్థూపాలను నిర్మించు జాగ్రతలు తీసుకున్నారు. హ‌జ్రత్ ఉమర్ రజి మెహ్‌రాబే నబ్వీలో నమాజ్ కొరకు ఇమామత్ చేయిస్తుండగా హత్యచేయబడ్డారు కావున ఇక ముందు ఇలాంటి ఏ దుర్ఘటనలు జరుగకుండ ఉండడం కోసం, హ‌జ్రత్ ఉస్మాన్ రజి మెహ్‌రాబ్ స్థానంలో ఒక రక్షణ గోడను ఏర్పాటు చేశారు. మస్జిద్ నబ్వీలో నిర్మించిన మొదటి రక్షణ చర్య ఇది. అనగా మెహ్‌రాబ్ ముందు కూడ ఒక అడ్డుగోడను నిర్మించి రక్షణ చర్యలు చేపట్టారు. అయినా కూడ నమాజ్ సల్పువారు ఇమాంను చూడవచ్చును. మొత్తానికి ఆ తరువాత అనేక సందర్భాలలో మస్జిదే నబ్వీని పొడిగించు కుంటూ వెళ్ళారు.

హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు. హ‌జ్రత్ ఉస్మాన్ రజిను నేను హ‌జ్రత్ సులైమాన్ (అ)ను పోల్చుతాను. వారికి కూడ భవనాలను నిర్మించాలనే ఆకాంక్ష ఉండేది. హ‌జ్రత్ అలీ సమయంలో అంతర్గత కలహాలు తప్పకుండా ఉన్నాయి. ఒకవైపు హ‌జ్రత్ అలీ ఉండగా మరోవైపు మువియా ఉన్నారు. ఆ కలహాల వలన ముసల్మానుల రక్తం చిందించిపోయింది. 6 సంవత్సరాల కాలంలో ఇస్లాం కొరకు ఎలాంటి ప్రగతి కార్యక్రమాలు చేపట్టలేకపోయారు. ఇస్లాం ప్రగతి హ‌జ్రత్ ఉస్మాన్ రజి కాలంతోనే ముగిసిపోయింది. ఆ తరువాత పరస్పర యుద్ధాలు కొనసాగాయి. హ‌జ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పుచున్నారు. మస్జిద్ పటిష్టముగా, శాశ్వతముగా ఉండాలనే నిబంధన ఏమియు లేదు. సాధ్యమైనంత వరకు స్థలాన్ని సేకరించి మస్జిద్ హద్దులను ఏర్పాటు చేసుకోవాలి. వెదురు లేదా మరేదైన గడ్డితో కప్పును నిర్మించవచ్చును. దేవుడు మొహమాటంను ఇష్టపడడు. ఆం హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ ఖర్జూర కొమ్మలు, ఆకులతో నిర్మించబడింది. హ‌జ్రత్ ఉస్మాన్ రజికు భవనాలను నిర్మించాలనే ఆకాంక్ష ఉన్నందున తమ కాలంలో పటిష్టముగా నిర్మించారు. అందుకే హ‌జ్రత్ సులైమాన్ మరియు ఉస్మాన్ ల గుణగణాలు కలుస్తాయి. ఈ కారణం చేతనే వారు ఈ విధముగా నిర్మించారు.

హిజ్రి 28వ సం॥లో హ‌జ్రత్ ఉస్మాన్ కాలములోనే నావిక దళాన్ని కూడ సిద్ధము చేయబడింది. హ‌జ్రత్

ఉస్మాన్ ఖిలాఫత్ కాలములో నావికా యుద్ధము చేసిన మొదటి వ్యక్తిగా అమీర్ ముఆవియహ్ బిన్ సుఫ్యాన్ నిలిచిరి. ప్రవర్తనలపరంగా అందరికంటే ఎక్కువ హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హ్రజత్ ఉస్మాన్ పోలి వుండిరని కథనములలో హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపినట్లు గలదు. హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఉస్మాన్ ఇట్లు ఉల్లేఖించిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమార్తె వద్దకు వచ్చిరి. వారు హ్రజత్ ఉస్మాన్ తల కడుగుతుండిరి. వారిట్లు ఉపదేశించిరి. ఓ నా కుమార్తె! అబూఅబ్దుల్లాహ్ అనగా ఉస్మాన్‌తో ఇలాగే మంచిగా వ్యవహరించుము. ఎందుకనగా వారు నా అనుచరులలో అందరికంటే ఎక్కువ నాతో ప్రవర్తనలపరంగా నన్ను పోలివున్నారు. హ్రజత్ యహ్యా బిన్ అబ్దుర్రహ్మాన్ బిన్ హాతిబ్ ఇట్లు ఉల్లేఖించారు. నా తండ్రి ఇట్లనుచుండగా నేను విన్నాను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో విషయమును పూర్తిగా చాలా అందముగా ప్రస్తావించుటలో నేను మరెవరిని చూడలేదు. కాని వారు ఎక్కువగా మాట్లాడక పోయేవారు.

హ్రజత్ అబూహురైరహ్ ఇట్లు ఉల్లేఖించారు. నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె అయిన హ్రజత్ ఉస్మాన్ సతీమణి సేవలోకి నేను హాజరవగా వారి చేతిలో దువ్వెన వుండెను. వారిట్లు తెలిపిరి. ఇప్పుడు నా వద్ద నుండి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వెళ్లిపోయారు. నేను వారి తలను దువ్వినాను. అప్పుడు వారు నన్ను ఇట్లడిగిరి. అబూఅబ్దుల్లాహ్ అనగా ఉస్మాన్ నీకు ఎలా అనిపించాడు. చాలా గొప్పగా అని నేను సమాధానమిచ్చితిని. బదులుగా వారిట్లనిరి. నవ్వు కూడ వారితో మర్యాదగా ప్రవర్తింపుము. ఎందుకనగా వారు నా అనుచరులలో అందరికంటే ఎక్కువ నా ప్రవర్తనలను పోలివున్నారు. ఇక్కడ హ్రజత్ ఉస్మాన్ ప్రస్తావనను ముగిస్తున్నాను.

హుజూర్ అన్వర్ జుమా ప్రసంగం చివరిలో గౌ॥ ముబష్షిర్ అహ్మద్ రింద్ సాహెబ్ ముఅల్లిమ్ సిల్‌సిలా రబ్వా, గౌ॥ మునీర్ అహ్మద్ ఫరాఖ్ సాహెబ్ మాజి జిల్లా అమీర్ జమాఅత్ అహ్మదియ్యా ఇస్లామాబాద్, బ్రిగేడియర్ రిటరైడ్ గౌ॥ లతీఫ్ ముహమ్మద్ లతీఫ్ సాహెబ్ మాజి జిల్లా అమీర్ జమాఅత్ అహ్మదియ్యా రావల్ పిండి, గౌ॥ కోనొక్ బేగ్‌ఓముర్ బీగోఫ్ ఆఫ్ ఫైజిస్తాన్ గార్ల విశిష్టతలను ప్రస్తావించి, జుమా నమాజ్ తరువాత వారి పరోక్ష నమాజ్‌లను చదువించెదనని ప్రకటించారు.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వన తవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వమిన్ సయ్యిఆతి అఅమాలినా మన్ యహ్ది హిల్లాహు ఫలా ముజిల్ల లహు వమన్ యుజ్‌లిల్‌హు ఫలా హాదియ లహు వనష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వనష్ హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహ్మకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్ ఉజ్‌కురుల్లాహ్ యజ్‌కురుకుం వద్‌వూ హు యస్తజిబ్‌లకుం వల జిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |